క్లుప్తంగా

నేత్రదానం



పెనుబల్లి: మండల పరిధిలోని వియంబంజ ర్‌కు చెందిన అడుసుమల్లి వెంకటేశ్వరరావు భార్య ధనలక్ష్మి మృతి చెందడంతో సత్తుపల్లి లయన్స్‌క్లబ్ సభ్యులు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి నేత్రదానానికి ఒప్పిం చారు. దీంతో సభ్యుల ఆధ్వర్యంలో ధనలక్ష్మి నేత్రాలను సేకరించి శనివారం ఖమ్మం నేత్ర నిధికి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ఎస్కే అబ్దుల్ సలాం, ఎస్.సుబ్బా రావు, బి.మల్లికార్జునరావు, ఎన్ బాబురావు, నాళ్ల జయరాం, ఎస్.సత్యనారాయణ, వినాయక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధిర సీడీపీఓగా బాల త్రిపుర సుందరి

మధిర: మధిర ఐసీడీఎస్ సీడీపీఓగా బాలత్రి పుర సుందరి శనివారం బదిలీపై వచ్చారు. ఇదివరకు ఖమ్మంలో సీడీపీఓగా పనిచేస్తున్న కవిత అడిషనల్ సీడీపీఓగా మధిరకు వచ్చి బాధ్యతలు చేపట్టారు.

జూనియర్ లెక్చరర్‌గా వెళ్లి.. ప్రిన్సిపాల్‌గా నియామకం



బాధ్యతలు స్వీకరిస్తున్న విజయకుమారి

కారేపల్లి: 1998లో జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా నియామకం పొంది మళ్లీ ప్రిన్సిపాల్‌గా బదిలీపై ఇక్కడికే రావటం సంతోషంగా ఉందని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయకుమారి అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఆర్థికసాయం

పెనుబల్లి: మండలపరిధిలోని లంకపల్లి గ్రామా నికి చెందిన నడి నాగరాజు కొంత కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం యువసేన సమితి సభ్యులు శనివారం రూ. 10,363 ఆర్థికసాయం అందజేశారు. కేశవరెడ్డి, నాని, తగరం రాజేశ్, గొల్లమందల గోవింద్, గోపి, తిరుపతిరావు, ముత్తారావు, నంగు నూరు, ఉమేష్, పర్సా ఆశోక్ పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలోని రామన్నపా లెం గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో గాయపడిన ముక్క రోజా, వైద్యని హైదరాబాదు చికిత్స పొందుతుండగా మొద్దులగూడెం వివే కానంద విద్యాలయం ప్రిన్సిపాల్ దేవిరెడ్డి నాగేంద్రరెడ్డి, సిబ్బంది రూ. 25వేలు ఆర్థికసా యం అందించారు.

నగదు వసూలు చేసిన యువకుడి అరెస్ట్

కామేపల్లి: అక్రమంగా నగదు వసూళ్లకు పాల్ప డిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలోని గోవిందాలకు చెందిన గుగు లోత్ టింకూ ఇటీవల కొత్తలింగాలకు చెందిన ఓ రైతు పంటను ధ్వంసం చేశాడు. ఐదేమిటని అడిగితే డబ్బు డిమాండ్ చేశాడు. ఆపై రైతు నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేయ గా బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేయ గా.. టింకూను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. కాగా, ఆయన గతంలోనూ పడకి పైగా కేసులు ఉన్నా యని ఎస్సై తెలిపారు.

వైఎస్సార్ చలువతోనే ఇంజనీరింగ్ పూర్తిచేశా..



ప్రియాంక

ఎర్రుపాలెం: దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఇంజనీరిం గ్ పూర్తిచేశానని మండలం లోని బనిగండ్లపాడుకు చెం దిన యన్నం ప్రియాంక తెలిపారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సివిల్ ఇంజనీర్ పోస్టుల నియామక ప్రక్రియలో ఆమె మెరిట్ మార్కులు సాధించి ఏఈగా ఉద్యోగానికి ఎం పికైంది. గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన యన్నం పిచ్చిరెడ్డి-కృష్ణకుమారి కుమార్తె ప్రియాంకను ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీ టీసీ శీలం కవిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అభినందించారు. ఆత ర్వాత ఆమె చదివిన సెయింట్ ఆన్స్ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

ఎగ్జిట్ పాయింట్‌కు సర్వే

ఎర్రుపాలెం: నాగ్‌పూర్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా మండలంలోని పెగళ్లపాడు ఆర్వోబీ సమీపాన ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఇరువైపులా 15 మంది రైతుల నుంచి ఐదెకరాల భూమి సేకరించారు. అయితే, రహదారి నుంచి జమ లాపురం రహదారిని కలిపేందుకు మరో కి.మీ. మేర విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా, శనివారం జరిగిన సర్వేలో ఏఈ గురు స్వామి, ఉద్యోగి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతకు సై..

యంత్రాలతో ఆధునిక వ్యవసాయానికి రైతుల బాటలు

- సమయం ఆదాతోపాటు కూలీల కొరతకు చెక్
- పవర్ టిల్లర్, చిన్న ట్రాక్టర్లతో జోరుగా పనులు

సండే స్పెషల్



యంత్రాన్ని కొనుగోలు చేస్తున్న రైతులు



ట్రాక్టర్‌ను బాగుచేస్తున్న వర్కర్



పవర్ టిల్లర్‌తో పత్తిలో పాటు చేస్తున్న మహిళా రైతు

తల్లాడ: నూతన సాంకేతిక వ్యవసాయ అభివృద్ధి చెం దుతోంది. ఒకప్పుడు కూలీల కోసం రైతులు వేచి ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండానే యంత్రాలు అం దుబాటులోకొచ్చాయి. కూలీలు చేసే పనిని యంత్రాలు తక్కువ సమయం లో చేస్తూ ఖర్చు కూడా తగ్గిస్తున్నాయి. సమయం ఆదా అవుతుండటంతో పాటు ఖర్చు కూడా తక్కువ గా ఉండటంతో రైతులు ఈ యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులే ఈ యంత్రాలను కొను గోలు చేస్తూ వ్యవసాయం చేస్తున్నారు. పవర్ టిల్లర్, కోనో వీడరు, చిన్న ట్రాక్టర్లతో రైతులు వ్యవసాయ పనులు చేస్తూ ఆధునిక వ్యవసాయానికి బాటలు వేస్తున్నారు.

పవర్‌టిల్లర్‌తో కలుపు మాయం..

పవర్ టిల్లర్‌తో ఎకరం పత్తిలో రెండు గంటల సమ యంలో కలుపుతీస్తుంది. అంతేకాకుండా తీసిన కలుపు మొక్కలు అదే మట్టిలో కలిపేయడంతో ఆ పంటకు సేంద్రియ ఎరువుగా మారి మేలు జరుగు తుంది. ఇంతకు ముందు కూలీలు కలుపు మొక్క లను తీసేస్తే వాటిని పీకే గట్టున పడేసేవారు. ఇదంతా లేకుండా పవర్ టిల్లర్ ద్వారా సాలు వారీగా పత్తి, మిర్చిలో కలుపు మొక్కలను తొలగించుకుంటా పోతుంది. ఇదే పవర్ టిల్లర్‌తో మందులు కూడా స్ప్రే చేయొచ్చు. అరకల సాయం లేకుండా పవర్ టిల్లర్‌తో చేయొచ్చు. దీనిని ఒకరు సులభంగా ఉపయోగించవచ్చు.

ఇంకా మరెన్నో..

వీటితో పాటు కలుపు మందు స్ప్రే చేసేందుకు, కలుపు తీసేందుకు బ్యాటరీ సిస్టంతో తక్కువ ధరకు యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. వాటితో పాటు చెట్ల కొమ్మలను కత్తిరించేందుకు, పురుగు మందులు స్ప్రే చేసేందుకు కూడా చిన్న యంత్రాలు వచ్చాయి. ఇంటి వద్ద పెంచుకుంటున్న ఆకు కూర గాయల మొక్కలకు కూడా ఉపయోగించుకొనేం దుకు యంత్రాలు సిద్ధంగా ఉన్నాయి. నూతన

చిన్న ట్రాక్టర్లతో సమయం ఆదా..



చిన్న ట్రాక్టర్‌తో పత్తిలో గొర్రు సెట్లు..

చిన్న ట్రాక్టర్‌తో కూడా అచ్చుతోలకం, సాలు ఐరువాలు చిన్న ట్రాక్టర్లు కూడా వ్యవసాయంలో అందుబాటులోకొచ్చాయి. రూ.4.60 లక్షల వ్యయంతో రైతులు చిన్న ట్రాక్టర్‌ను కొనుగోలు చేస్తున్నారు. తమ వ్యవసాయ పనులు పోను మిగిలిన సమయంలో వేరే రైతుల పనులకు ఈ ట్రాక్టర్‌ను ఉపయోగిస్తున్నారు. చిన్న ట్రాక్టర్ ద్వారా కూడా కలుపు మొక్కలను పీకి వేస్తూ మట్టిలో కలిపేస్తుంది. కూలీల ఖర్చు తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుంది. ఎకరం మిర్చి, పత్తి పైర్లలో రెండు గంటల్లోనే అచ్చు తోలకం, సాలు ఐరువాలు పూర్తి చేస్తుంది.

సాంకేతిక వ్యవసాయ విధానంలో కొత్తగా ఆలోచిస్తే ఎలాంటి పంటలైనా సాగు చేసుకొనే అవకాశం ఉంటుంది.

సమయం కలిసొస్తుంది



పవర్‌టిల్లర్‌ను మేము గత ఏడాది నుంచి ఉపయోగిస్తు న్నాం. దీంతో కూలీల ఖర్చు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుంది. కేవలం రెం డు గంటల్లోనే ఎకరం భూమిలో కలుపు తీయొచ్చు. పవర్ టిల్లర్ ద్వారా కలుపు తీయడంతో సేంద్రియ ఎరువుగా ఉపయోగ పడుతుంది.

– దామవరపు మణి, తల్లాడ

తేలికగా వాడుతున్నా..



పవర్ టిల్లర్‌తో పనులు తేలిక గా ఉంటుంది. తోటి రైతులను చూసి రూ.40 వేలతో పవర్ టిల్లర్ తీసుకున్నా. పత్తి, మిర్చి, ఇతర మెట్ట పంటలకు బాగా పనిచేస్తుంది. కలుపు తీయాలంటే గతంలో కూలీలు వచ్చే వరకు ఆగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండానే పవర్ టిల్లర్ ద్వారా పని అవుతుంది.

– సున్నం రాము, తల్లాడ

కూలీల ఖర్చు, సమయం ఆదా..



వ్యవసాయ యంత్రాలు కొనేం దుకు రైతులు ఆసక్తి చూపిస్తు న్నారు. యంత్రాలు వాడి పను లు చేయడంతో చాలా సమయం మిగులుతుంది. దీం తోపాటు కూలీల ఖర్చు తగ్గి, దిగుబడికి సహాయప డుతుంది. రైతులకు కష్టం తగ్గించి పనులు సులభం చేసేందుకే ఇంకా ఎన్నో యంత్రాలు అందుబాటు లో ఉన్నాయి.

– కంభాల నాగార్జున, యంత్రాల షాపు యజమాని, తల్లాడ

మాఫీ అయిన రైతులందరికీ రుణాలు ఇవ్వాలి



బ్యాంకు అధికారులకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: ప్రభుత్వం రుణమాఫీ చేసిన ప్రతీ రైతుకు తిరిగి బ్యాంకర్లు కొత్త రుణాలు ఇవ్వాలని తెలం గాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాం బాబు కోరారు. ఈ మేరకు సంఘం నాయకులు శనివారం వైరాలో బ్యాంకు అధికారులకు వినతిప త్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లా డుతూ.. ప్రభుత్వం రుణాలు మాఫీ చేసినా బ్యాం కర్లు నో డ్యూ సర్టిఫికెట్, ఈసీ పేరుతో కొర్రీలు పెడ్తున్నారు. అనంతరం నాయకులు గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా సిరిపురం – పినపాక మధ్య నిర్మిస్తున్న అండర్‌పాస్‌ను పరిశీలించారు. అండర్ పాస్ నిర్మాణ ప్రాంతంలో దెబ్బతిన్న పొలాలు, రహ దారులను తక్షణమే మరమ్మతులు చేయాలని రాం బాబు డిమాండ్ చేశారు. నాయకులు సుంకసింద రావు, ప్రతాపరావు, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, మల్లికార్జున్, వెంకట్, నారాయణ, పుల్లయ్య, మ దు, రామకృష్ణ, సుధాకర్, నాగేశ్వరరావు, హుసేన్, చలపతిరావు, రైతులు నాగేశ్వరరావు, అమరేంద్ర, మధు, రామకృష్ణ, లక్ష్మయ్య, ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పెనుబల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండిం గ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యా లయంలో సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వ హించారు. లక్ష్మి, సీహెచ్ నీలమ్మ, అన్నపూర్ణ, లక్ష్మీ రాధా, కామమ్మ, మాణిక్యమ్మ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..



వైరా: మైక్ సెట్ అందజేస్తున్న క్లబ్ సభ్యులు



తల్లాడ: కూలీలకు అన్నదానం

వైరా: లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ డాక్టర్ పూర్ణచం దర్‌రావు జన్మదినం సందర్భంగా వైరాలోని శాం తినగర్ బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శనివారం మైక్‌సెట్‌ను వితరణగా అందజేశారు. క్లబ్ వైరా అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ ఉపేందర్‌రావు, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రావు, సభ్యులు రమేష్, రాం బాబు, రాంగోపాల్, నాగేశ్వరరావు, కృష్ణార్జున రావు, బుచ్చి రామారావు, హెచ్ఎం భూక్యా సుశీల, కాంగ్రెస్ హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు వర ప్రసాద్, పవన్ పాల్గొన్నారు.

అన్నదానం

తల్లాడ: లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ బీబీసీ రావు జన్మదినం సందర్భంగా పంట పొలాల్లో కూలీలకు అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు బిల్లకొండ ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కర్నాటి లక్ష్మా రెడ్డి, కటికి వెంకటేశ్వర్‌రావు, శీలం వెంకటేశ్వర్లు, నర సింహారావు, ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

తోపుడు బండి అద్దాలు..

కల్లూరురూరల్: మండలంలోని మర్లపాడు, వెంక టాపురంలలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కూల్ బుక్స్, డ్రాయింగ్ పుస్తకాలు, పలకలు, డిక్షనరీలు, టేబుల్ బుక్స్, ఇంగ్లిష్ మీడియం స్టడీ మెటీరియల్ లను తోపుడు బండి నిర్వాహకులు సాదిక్ అలీ అం దజేశారు. హెచ్ఎంలు రమణయ్య, సోమ్లానాయక్, ఎర్రం అప్పారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పరీక్షా ప్యాడ్లు, పెన్నులు..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గుడిపాడు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులు, చిన్నారులకు ఖమ్మంలోని న్యాయశాస్త్ర విద్యార్థి రాజు జన్మదినం పురస్కరించుకుని పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ నిర్వాహకులు నర్సింహారెడ్డి, తోట కిరణ్, ఏషయ్య, నాగు, సురేష్, సుధీర్ తదితరులు ఉన్నారు.

మధిరగొండ: మండలపరిధిలోని గోకినేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యార్థి ప్రజ్ఞా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బ్యాగులు, స్లేట్లు ఉచితంగా నరి సామాగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎం బాలస్వా మి, సొసైటీ కార్యదర్శి కదిలి వంశీ, కదిలి నాగ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా పరీక్షా ప్యాడ్లు, పలకలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఉంటున్న దాదా ప్రవంతి, నిఖిల్ కుమార్తె తారా



కల్లూరురూరల్: విద్యార్థులతో సాదిక్ అలీ



సత్తుపల్లిటౌన్: పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు



మధిరగొండ: బ్యాగులతో విద్యార్థులు

బీసీ సంఘాల ఐక్యవేదిక మండలాధ్యక్షుడిగా కాలసాని



ఎన్నిక పత్రాలు అందుకుంటున్న సంఘం నాయకులు

బోనకల్: బీసీ సంఘాల ఐక్య వేదిక మండ లాధ్యక్షుడిగా కాలసాని వరకుమార, జిల్లా ఉపా ధ్యక్షుడిగా జంపాల రవి ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మం పట్టణంలో జరిగిన బీసీ సంఘాల ఐక్యవేదిక ముఖ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేఖా సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు పదవులు రావటానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీకాస్తు మెయిన్ బ్రాంచ్ వద్ద సోమవారం సింగరేణి పరిరక్షణ యాత్ర బృందం ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.పాండు రం గారావు కోరారు. ఈ మేరకు స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో పరిరక్షణ యాత్ర పోస్ట ర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, మోరంపూడి వెంకటరావు, కొలికి పోగు సర్వేశ్వరరావు, రమణ, కుమారి, ప్రసాద్, రమేష్, రాము పాల్గొన్నారు.

బైక్ చోరీ

సత్తుపల్లిటౌన్: ఇంట్లో పార్కింగ్ చేసిన బుల్లెట్ వాహనం చోరీకి గురైన ఘటన ఇది. పట్టణం లోని గుడిపాడు రోడ్డుకు చెందిన ఇమ్మనేని శ్రీనివాసరావు తన బుల్లెట్ వాహనాన్ని ఇంట్లో శుక్రవారం రాత్రి పార్కింగ్ చేశాడు. శనివారం ఉదయం లేచి చూసే లేకపోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

భట్టికి సన్మానం

చింతకాని: రైతులకు రెండు విడతల రుణమా ఫీ చేసినందుకు రైతువేదికలో రైతులు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా రైతులు పూలమాలలు, శాలువాలతో భట్టివిక్ర మార్కను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి చెందిన కట్టా రోశయ్య వినికిడి యంత్ర పరికరం కోసం రూ.1.25 లక్షలు, కట్టా ఇందుకి చెవి ఆపరేషన్ కోసం రూ.5 లక్షల ఎల్ఓసీ ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలి పారు. కీలారు మనోహర్‌బాబు, బాబురావు, నాగేశ్వరరావు, షేక్ రహ్మతుల్లా, చింతల సైదు లు, నారపోగు రామకృష్ణ, పూనాటి సురేష్, పొనుగోటి ప్రసాద్, ఉమారాణి ఉన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వాములు కండి



సత్తుపల్లిరూరల్: మాట్లాడుతున్న నాగేశ్వరరావు



కల్లూరురూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ రఘు



ముదిగొండ: మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి

సత్తుపల్లిరూరల్: ఈనెల 5 నుంచి 9 వరకు జరిగే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలం దరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ చిన్న నాగేశ్వరరావు కోరారు. సత్తుపల్లిలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం జరిగిన వీఓఏ అవగాహన కార్యక్రమంలో మాట్లా డారు. ఐకేపీ ఎంపీఎం కృష్ణయ్య, ఏపీఎం సుబ్బా రావు, డ్వాక్రా ఈఓ రత్నకుమారి, సీసీలు రామా రావు, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేందర్ పాల్గొన్నారు.

కల్లూరురూరల్: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ బీరవల్లి రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ పులి సాం బశివుడు, డిప్యూటీ తహసీల్దార్ బట్టి ప్రసాద్, ఎం పీఓ సురేష్‌బాబు, ఐకేపీ ఏపీఎం వెంకటరామా రావు, సీడీపీఓ రహిమున్నీసా, సూపర్‌వైజర్లు, వ్యవ సాయ శాఖ అధికారిణి రూప, సిబ్బంది ఉన్నారు.

ముదిగొండ: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సమా వేశం నిర్వహించారు. ఎంపీఓ వాల్మీకి కిషోర్, డీఈ రాంబాబు, ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న నాయకులు

కారేపల్లి: గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, పండిట్లు, పీఈటీ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ.నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డీఎస్.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో పెడరేషన్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. మం డల అధ్యక్షప్రధాన కార్యదర్శులు కేవీ కృష్ణారావు, బి.మంగీలాల్, ఉపాధ్యక్షుడు సూర్య, ఆర్.నాగల క్ష్మి, కోశాధికారి ఎం.నాగేశ్వరరావు, మండల కార్యద ర్శులు లకుపతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

కల్లూరురూరల్: విద్యార్థులు సినిమా హీరోలను కాకుండా మహనీయులను ఆదర్శంగా తీసు కోవాలని జన విజ్ఞాన వేదిక నాయకుడు రామ్ ప్రదీప్ కోరారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం విస్తృతంగా పర్య టించి విద్యార్థి వికాసం, ఉపాధ్యాయుల పాత్రపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను అరికట్టాలి



మాట్లాడుతున్న రమణ

మధిర: మహిళలపై జరుగుతున్న హింసను అరిక ట్టాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమ ణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బోడేపూడి భవన్‌లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘ ఐద్వా మధిర మండల కమిటీ సమావేశం సంఘం మండలాధ్యక్షురాలు తేజావత్ వజ్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. గొర్రాజు ధనలక్ష్మి, రమాదేవి, గర పాటి మంగమ్మ, చిద్రా ధనలక్ష్మి, దుర్గమ్మ, రాణి, విజయమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చరిత్రాత్మకం



మాట్లాడుతున్న సునీల్

మధిరరూరల్: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైనదని ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. మండలాధ్యక్షుడు కొండూరి రాజే ష్, నాయకులు బనకప్రుడి శ్రీను, రాయబారపు దేవ దాసు, ఆశీర్వాదం, పవన్ కళ్యాణ్, కంటెపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు అమృతం



మధిర: సామూహిక అన్నప్రాసన

మధిర: అమ్మ పాలు అమృతం అని మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంక టరెడ్డి అన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని సెక్టార్ 2 మడుపల్లి అంగన్ వాడీ సెంటర్‌లో సెక్టార్ సూపర్‌వైజర్ జక్కుల నాగ సత్యావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సామూహిక అన్నప్రా సన, సీమంతాలు నిర్వహించారు. కౌన్సిలర్ మేడి కొండ కళ్యాణి, సూపర్‌వైజర్ సత్యావతి ఏఎన్ఎం లీల, హెచ్ఎం లింగంపల్లి అప్పారావు, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, రాధా, శివకుమారి ఉన్నారు.



సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లిలో..

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కాకర్లపల్లి ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టతను వివరించి అనంతరం ర్యాలీ నిర్వహిం చారు. సత్తుపల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కనకదుర్గ, సూపర్‌వైజర్ రమాదేవి, ఏఎన్ఎం పద్మ, మంజుల, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, సంధ్య, నాగ శిరోమణి, నాగిని, సుందర్రాణి పాల్గొన్నారు.

కొణిజర్ల: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తనికెళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అన్న ప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ ఏసీడీపీఓ యం .ఉషారాణి, సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అం గన్‌వాడీ టీచర్లు రూప్సీ, శివరంజని ఉన్నారు.

ఏన్కూరు: మండల పరిధిలోని తూతకలింగన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని, హెచ్ఎం శ్రీదేవి ఉన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రా సన వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శకుమార్, అంగన్‌వాడీ టీచర్లు నాగ మణి, మాధవి, తిరుపతమ్మ, సిబ్బంది ఉన్నారు.

వైరారూరల్: మండలంలోని కె.రేవెన్యూ గిరిజనపురం అంగన్ వాడీ సెంటర్-1లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

పాలకవర్గాలకు ఘన వీడ్కోలు

పదవీ కాలం పూర్తి కావస్తున్న పాలక వర్గా లకు శనివారం వీడ్కోలు పలికారు. ఎంపీటీ సీ, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం పూర్తికానున్న క్రమంలో ఐదేళ్ల పాటు వారి చేసిన సేవలు ప్రశంసిస్తూ సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



కల్లూరు: ప్రజాప్రతినిధులకు సన్మానం..



ఏన్కూరులో..



తల్లాడ: అన్నారుగూడెంలో..



వైరారూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..



బోనకల్‌లో..